## దుర్గమ్మ సేవలో ఎం.పి చిన్ని దంపతులు





# మనం

## కృష్ణా / గుంటూరు

ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు

సోమవారం | 4 | ఆగస్టు | 2025 | పేజీలు:5









- ఉయ్యూరు , మనం న్యూస్

# అన్యాక్రాంతమై అదృశ్యమైన సత్రాలు

వివరాలు లోపల పేజీలో...



# ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం

ఇన్చార్జి జిల్లా కలెక్టర్ గీతాంజలి







నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

# స్వచ్ఛ విజయవాడ సాధించుకుందాం

పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

ఔత్సాహిక కళాకారులతో సాంప్రదాయ నృత్య ప్రదర్శన పోటీలు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ




-విజయవాడ పశ్చిమ, మనం న్యూస్

# గోమాత మేతకోసం 18 వేల 500 విరాళం



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 03 (మనం న్యూస్):** పెనుగంచిప్రోలులో వేచేసి ఉన్న లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో ఉన్న గోమాతకు మేతను సమకూర్చేందుకు గాను కొనకంచి గ్రామానికి చెందిన దేవరపల్లి నారప్పరెడ్డి దంపతులు రు.18 వేల 500 రూపాయలను ఆదివారం నాడు ఆలయ దేవాదాయ ధర్మాధాయ శాఖ అధికారికి అందజేశారు. దేవరపల్లి నారప్పరెడ్డి మాట్లాడుతూ గోమాతకు ఆహారాన్ని అందించడం వలన సర్వ శుభాలు కలుగుతాయని అన్నారు. తిరుపతమ్మ ఆలయానికి ఏదో విధంగా తాము సహకారం అందించాలనే ఆలోచనతో ఈ విదంగా గోమాతకు ఆహారాన్ని ఏర్పాటు చేయాలనే సంకల్పంతో విరాళాన్ని అందిచంనట్లు తెలిపారు.

# ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు సమర్థవంతంగా అమలు

- **తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి.రాజేంద్ర ప్రసాద్**



**ఉయ్యూరు టౌన్, ఆగస్టు 03 (మనం న్యూస్):** ఆదివారం నాడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఉయ్యూరు పట్టణ పార్టీ అధ్యక్షులు జంపాన గుర్నాథరావు ఆధ్వర్యంలో ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో ఇరవయ్యవ వార్డు లో మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుని,కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తుంటే ప్రజల్లో ఆనందం కనిపిస్తుందని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల 85 వేల 838 మంది రైతులకుతొలి విడతగా ఏడువేల చొప్పున వారి ఖాతాల్లో ప్రభుత్వం జమచేసిందని అన్నారు,అదే విధంగాతల్లికి వందనం ,దీపం 2.0ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్లు ,అన్న క్యాంటీన్లు ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ఇలా సామాన్యులకు అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తూ అధికారాన్ని అప్పజెప్పిన ప్రజల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని రాజేంద్ర ప్రసాద్ అన్నారు.

# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ చంద్రబాబు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 3 (మనం న్యూస్ ):** మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ 38వ డివిజన్ విస్తృత స్థాయి సమావేసం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ బోండా నిరీష్ ఆయా డివిజన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బాబు మోసాలను, ప్రజలకు ఇచ్చిన బాండ్లు, వైయస్ జగన్ ప్రెస్ మీట్ ని టివిలో చూపించారు. ఇంటింటికి క్యూ ఆర్ కోడ్ తో వెళ్లి ప్రజలతో ఆ క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేపించి కూటమి మోసాలను వివరించాలని కోరుతూ క్యూ ఆర్ కోడ్ ని ఆవిష్కరించారు మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల అమలు కానీ హామీలు ఇచ్చారని, ఎన్నికలయిన తరువాత అమలు చేయడం సాధ్యం కాదని అన్నడం సిగ్గు చేటు అన్నారు. చంద్రబాబు మాటలు ప్రజలెవ్వరూ నమ్మరని తెలిసి పవన్ కళ్యాణ్ చంద్రబాబు తమ ప్రతినిధులను ఇంటింటికి పంపించి జగన్ మోహన్ రెడ్డి ద్వారా ప్రతి ఇంటికి సంవత్సరానికి 1 లక్ష రూపాయలు వస్తే చంద్రబాబు అధికారంలోకి వస్తే 2 లక్షల రూపాయలు లబ్ది ప్రతి సంవత్సరం ఇస్తామని చెప్పారన్నారు. ప్రజలను మోసం చేసేవిధంగా మీ ఇంట్లో ముగ్గురు పిల్లలు ముగ్గరికి అమ్మఒడి వస్తుందని ముగ్గురు పిల్లలకి కలిపి మూడు పదిహేను వేలు 45 వేలు వస్తుందని , 18 ఏళ్ళు దాటిన ప్రతి మహిళకి నెలకు 15 వందలు ఇస్తామని ఇంటికి ఇద్దరు ఉంటె ఇద్దరికీ నెలకి 15 వందలు చొప్పున సంవత్సరానికి 36 వేలు వస్తుందని, చదువు పూర్తయి ఉద్యోగం లేని నిరుద్యోగులకు నెలకి 3 వేళ చొప్పున సంవత్సరానికి 36 వేలు ఇస్తామని ఇతరాలు పథకాలు వాటి ద్వారా వచ్చే లబ్దిని రాసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ త్రికరణ సుద్ధితో జూన్ 24 నుంచి అమలు చేస్తామని సంవత్సరానికి 2 లక్షల రూపాయల లబ్ది చేకూరుతుందని 5 సంవత్సరాలకి కలిపి 10 లక్షలు లబ్ది చేకూరుతుందని పత్రాలను, బాండ్లను పంచి ప్రజలను మోసం చేశారన్నారు. ఆ పత్రాలను చూసి చంద్రబాబు మారడేమో అని ప్రజలు నమ్మి ఓట్లేశారని అన్నారు. అచ్చమ్ నాయుడు అడ బిడ్డ నిధి అమలు చేయాలంటే ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్మేయాలంటున్నాడని ఎన్నికల ముందు నీకు నీకు పదిహేను వేలు అన్నపుడు మీకు తెలీదా మీకు సిగ్గుందా అని ప్రశ్నించారు. కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయిస్తూ అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. సుపరిపాలనతో కొంత మంది కూటమి నేతలు తిరుగుతున్నరన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాత్రం తిరగడం లేదని సుపరిపాలన జరగలేదని అతనికి తెలిసే తిరగడం లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేశారన్నారు. చంద్రబాబు హయాంలో అన్ని వ్యవస్థల్ని నిర్వీర్యం చేశారు. చంద్రబాబు చేసిన మోసాలను, జగన్ మోహన్ రెడ్డి చేసిన మంచిని ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రజల వద్దకు వెళ్లి ఎన్నికల ముందు చంద్రబాబు పత్రలలో పథకాలు వచ్చాయ లేదా అన్ని ప్రజలను అడిగి గుర్తుచేయాలన్నారు. అభివృది సంక్షేమం జరగాలంటే వైసిపి జెండా ఎగరాలని మరల జగన్ మోహన్ రెడ్డి కె సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ హోదాలలో పదవులు పొందిన వారు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుంది

- **ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ తూర్పు, ఆగస్టు 03 (మనం న్యూస్):** ప్రజలు ఆరోగ్యంగా వుంటేనే రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు విశ్వసిస్తారని, అందువల్ల రాష్ట్రంలో పేదల వైద్య ఖర్చులను సీఎం సహాయ నిధి ద్వారా అందజేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.8 లక్షల 30 వేల 482 విలువగల ఆరు చెక్కులను ఎంపీ కేశినేని శివనాథ్ ఆదివారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్ లో స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. అలాగే వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పెద్ద పేగు ఆపరేషన్ జరిగిన మండపాక నళిని మోహన్ కి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.3 లక్షల చెక్కును, బ్లడ్ సర్క్యులేషన్ ఆగి కాలు తొలగింపు ఆపరేషన్ చేయించుకున్న ఉంగారాల గద్దెయ్య కి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.97,921 చెక్కును ఆయన కుమార్తె ఉంగారాల కనకశ్రీకి, లివర్ సమస్య కారణంగా మృతి చెందిన వూటుకూరి నరసింహారావు కి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.96,030 చెక్కును, ఆయన కుమారుడు లక్ష్మీ దుర్గా మారుతికి , క్యాన్సర్ ఆపరేషన్ చేయించుకున్న సి.హెచ్. వరలక్ష్మీ సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.77,000 చెక్కును, ఊపిరితిత్తులు,ఛాతి నొప్పి సమస్యతో బాదపడిన పలంకి విజయకుమారికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.1,55,302 చెక్కును, గుండె సమస్యతో బాధపడిన చెందిన గుల్లపల్లి సుబ్రహ్మణ్యం కి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.1,04,229 చెక్కును ఎంపీ కేశినేని శివనాథ్ అందజేశారు. తమకి సీఎంఆర్ఎఫ్ వచ్చే విధంగా సాయం చేసిన ఎంపి కేశినేని శివనాథ్ కి లబ్ధిదారులు కృతజ్ఞతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు మన్నే జయప్రకాష్ , కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణిలతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నిర్మల హృదయలో బ్రేడ్, పండ్లు పంపిణీ



- **ఎంపీ కేశినేని శివనాథ్ తనయుడు కేశినేని వెంకట్.**

**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 03 (మనం న్యూస్):** విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పుట్టిన రోజు వేడుకలు 23వ డివిజన్ కార్పొరేటర్ టిడిపి ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి ఆధ్వర్యంలో గవర్నర్ పేట బందర్ రోడ్డు నందు ఉన్న నిర్మల హృదయ భవనంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ కుమారుడు కేశినేని వెంకట్ కేక్ కట్ చేశారు.. అనంతరం అనాథలకు, వృద్ధులకు ఫ్రూట్స్, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు, టిడిపి నాయకులు వసంతరావు, రవి, సూర్య, రత్నలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

- **ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**




**విజయవాడ సెంట్రల్, ఆగస్టు 03 (మనం న్యూస్):** సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

# స్వచ్ఛ విజయవాడ సాధించుకుందాం

- **పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి**
- **ఔత్సాహిక కళాకారులతో సాంప్రదాయ నృత్య ప్రదర్శన పోటీలు**



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 03 (మనం న్యూస్):** పర్యావరణ పరిరక్షణకై జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ వివిధ రూపాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. స్వచ్ఛ విజయవాడ సాధనలో భాగంగా జిల్లా యంత్రాంగం, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో హరిత బెరం పార్కులో సంప్రదాయ నృత్య పోటీలను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ఔత్సాహిక నృత్య కళాకారులు తమ తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించేందుకు ఇటువంటి వేదికలు దోహద పడతాయన్నారు. విజయవాడ నగరం ప్రతిభావంతులైన కళాకారులకు కేంద్రంగా ఉందన్నారు. సాంస్కృతిక, సాహిత్య, సామాజిక సేవ... ఏ రంగాన్ని తీసుకున్నా ప్రపంచ స్థాయిలో ఎంతోమంది నగరం నుంచి వారి ప్రస్థానం ప్రారంభించారని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణపై తరచుగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలలో అవగాహన పెరుగుతుందన్నారు. ఇప్పటికే నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం కొనసాగుతోందన్నారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగం వల్ల పర్యావరణానికి హాని జరగడమే కాకుండా నగర ప్రజలు ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర్కొంటారన్నారు. బాలబాలికల్లో పర్యావరణం పై అవగాహన పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర మాట్లాడుతూ ప్లాస్టిక్ ఉత్పత్తుల నిరోధంపై ప్రజలలో చైతన్యం పెంచేందుకు వివిధ కళారూపాలతో ప్రచార కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా వరుసగా ఐదు ఆదివారాలు ఈ నృత్య పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలలో వయస్సుల వారీగా కళాకారులు తమ ప్రదర్శనలు ఇస్తున్నారన్నారు. ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం స్వచ్ఛ విజయవాడ సాధన కోసమేనన్నారు. ఐదవ ఆదివారం విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. జాయింట్ కలెక్టర్ యస్. ఇలక్కియ, మేరీటైం బోర్డు సీఈవో ప్రవీణ్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



# కీసర ,పెరకలపాడు గ్రామాలలో బాబు షూరిటీ- మోసం గ్యారంటీ



**కంచికచర్ల, ఆగస్టు 03 (మనం న్యూస్):** వైఎస్ఆర్ సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావుల ఆదేశాల మేరకు బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల మండలంలోని కీసర, పేరకలపాడు గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు బండి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోని గుర్తుకు తెస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలతో సహా వందకు పైగా హామీలను ప్రకటించారని, అయితే అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు కాలేదని ప్రజలకు వెన్నుపోటు పొడిచిన బాబును మనమందరం ప్రశ్నించి ప్రజలకి తెలియజేయాలని దిశా నిర్దేశం చేశారు.

## గ్రామాలకు వైసిపి అధ్యక్షుల ఎన్నిక.

కీసర గ్రామ వైసిపి అధ్యక్షుడిగా బోళ్ళ ప్రసాదరావు ను గ్రామ పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పేరకలపాడు గ్రామ అధ్యక్షుడిగా పరిటాల గంగాధర్ ను గ్రామ పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల రమేష్, బుడ్డి సత్యనారాయణ, రాయల నరసింహారావు, మంగళపూడి కోటేశ్వరరావు , ముప్పాళ్ళ శివాజీ, పాపట్ల స్వామి, కందుల అశోక్, గోపిదేసి పున్నయ్య, పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి పెద్దపెట్టవేసేది చంద్రబాబునాయుడు ప్రభుత్వమే



- **ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**

**విజయవాడసెంట్రల్, ఆగస్టు 3(మనంన్యూస్):** సింగ్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు సెంట్రల్ నియోజకవర్గం లోని 27వ డివిజన్ కు చెందిన పల్లి మన్నీ 49,840 రూపాయలు, భూపతి వెంకట పద్మావతి 64270 రూపాయలు, చంద్రిక గోవిందా 46,280 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు చేతన మీదగా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ పేదలకు అన్ని రకాలైనటువంటి అధునాతనమైనటువంటి వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని, అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ వైద్యశాలల్లో వేమల ఆరోగ్య నిమిత్తం వైద్యం చేపించి, సీఎం సహాయనిధి ద్వారా లబ్ధిదారులను ఆదుకుని వారికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి పేదలందరికీ ప్రభుత్వ దవాఖానాల ద్వారా అన్ని రకాలైనటువంటి వైద్యం చేపించడంతోపాటు సూపర్ స్పెషాలిటీ వైద్యం కూడా వారికి అందుబాటులోకి తీసుకొచ్చేటువంటి విధముగా, మెరుగైనటువంటి వైద్యం అందిస్తూ పూర్తిగా కృషి చేస్తున్నామని దానిలో భాగంగానే విజయవాడ సెంట్రల్ పరిధిలో ఉన్నటువంటి 27వ డివిజన్ బావజీపేటకు చెందినటువంటి జూపల్లి మనీ, దుర్గాపురంకు చెందినటువంటి, భూపతి పద్మావతి గోవింద్ లకు ఈనాడు సుమారుగా 1,80,000 చెక్కులను వారికి అందజేయడం జరిగిందని తెలిపారు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యం నిర్లక్ష్యం చేసినటువంటి ఫలితంగా ప్రైవేటు కార్పొరేట్ వైద్యానికి పేద వర్గాలను దూరం చేసినటువంటి ఫలితంగా అనేక రకాలుగా ఆరోగ్యం పాడయి మరణించినటువంటి సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ విచారం వ్యక్తం చేశారు, ఆరోగ్య నిమిత్తం ఎవరు కూడా ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడి ( ఎల్ ఓ సి ) చెక్కులను వైద్యులకు అందజేస్తున్నామని, మరికొన్ని వైద్యలకు సీఎం సహాయనిధి సీఎంఆర్ ఆదుకుంటున్నామని, ప్రజలకు ఆరోగ్య నిమిత్తం ఇటువంటి సమస్య ఉన్న తమను సంప్రదించాలని ప్రజలకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో :జూ టిడిపి రాష్ట్ర కార్యదర్శి డివిజన్ ఇంచార్జ్ నవలతం సాంబశివరావు, అధ్యక్షులు దాసరి జయరాజు, ప్రధాన కార్యదర్శి మల్లంపల్లి సురేష్, వర్రు మస్తాన్, అలా తారక రామారావు తదితరులు పాల్గొన్నారు

# భవిష్యత్తులో సోషల్ మీడియా రాజీనామాలపై ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే




**నందిగామ టౌన్ , ఆగస్టు 03 (మనం న్యూస్):** ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదివారం నాడు తన కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా వేదికగా రాజీనామాలు ప్రకటించడం ఒక ఆనవాయితీగా మారిపోయింది. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు తమ రాజీనామాలను సోషల్ మీడియా ప్లాట్ఫామ్ల ద్వారా ప్రకటించడం సర్వసాధారణంగా మారింది. అయితే, ఈ పరిణామంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇటువంటి సోషల్ మీడియా రాజీనామాలను చూస్తూ ఊరుకోవడం, సహించడం లేదా ఉపేక్షించడం అనేది జరగదని ఆమె స్పష్టం చేశారు. సోషల్ మీడియా ద్వారా రాజీనామాలు ప్రకటించడం వల్ల రాజకీయ వ్యవస్థలో అస్థిరత ఏర్పడుతుందని, ఇది ప్రజల్లో గందరగోళం సృష్టిస్తుందని తెలియజేస్తూ. రాజీనామా వంటి కీలక నిర్ణయాలు సోషల్ మీడియాలో ప్రకటించడం కంటే, అధికారిక వేదికల ద్వారా, నిర్మాణాత్మకంగా చర్చించి, పార్టీ అధిష్టానంతో సంప్రదించి తీసుకోవాలని ఆమె సూచించారు. సోషల్ మీడియా రాజీనామాలు కేవలం రాజకీయ డ్రామాగా మారుతున్నాయి. ఇవి ప్రజల్లో అపనమ్మకాన్ని పెంచడమే కాకుండా, పార్టీల అంతర్గత క్రమశిక్షణను దెబ్బతీస్తాయి. ఇటువంటి చర్యలను ప్రభుత్వం గానీ, పార్టీ అధిష్టానం గానీ సహించదు,' అని తంగిరాల సౌమ్య మండిపడ్డారు. ఆమె మాటల్లో, రాజకీయ నాయకులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని, సోషల్ మీడియాను రాజీనామాల కోసం ఉపయోగించడం వల్ల ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటాయని ఆమె వాపోయారు. పార్టీలో కష్టపడినా ప్రతిఒక్కరికి వారి కష్టానికి తగిన న్యాయం, గుర్తింపు తప్పకుండా ఉంటుంది. అలాగే వివిధ వార్డుల్లో మనం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు సంబంధించిన అభివృద్ధి పనులు కూడా ప్రాధాన్యత క్రమంలో తప్పక నూరు శాతం పూర్తవుతాయని అందులో ఎలాంటి సందేహం అవసరం లేదని కూటమి ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని తెలియజేస్తూ, ఎటువంటి ఇబ్బంది ఉన్న అధిష్టానం దృష్టికీ తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా, ఆమె సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ఖండిస్తూ, దాని నియంత్రణకు కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు.

# దుర్గమ్మ సేవలో ఎం.పి కేశినేని శివనాథ్ (చిన్ని) దంపతులు



- **జన్మదినం సందర్భంగా దేవాలయాల సందర్శన**
- **కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు**

**విజయవాడ పశ్చిమ,ఆగస్టు 3 (మనం న్యూస్):** విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తన జన్మదినం సందర్భంగా ఇంద్రకీలాద్రి పైన కనకదుర్గ అమ్మవారిని, శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం లో వినాయక స్వామిని ఆయన సతీమణి జానకి లక్ష్మీ, కుమారుడు వెంకట్, కుమార్తె స్నిగ్ధలతో ఆదివారం ఉదయం దర్శించుకున్నారు. ఈ రెండు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. ఎంపి కేశినేని శివనాథ్ కు కనకదుర్గమ్మ ఆలయ ఈ.వో వి.కె శీనా నాయక్ స్వాగతం చెప్పగా, మంగళ వాయిద్యాల తో ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రోచ్చారణ తో ఆహ్వానం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఎంపి కేశినేని శివనాథ్ ను ఆయన సతీమణి జానకీ లక్ష్మిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేయగా, ఆలయ ఈ.వో వి.కె శీనా నాయక్ అమ్మవారి చిత్రపటాన్ని కేశినేని శివనాథ్ దంపతులకు అందజేశారు. ఆ తర్వాత కెనాల్ రోడ్ లోని విఘ్నేశ్వర స్వామి దేవస్థానంలోని వినాయకుడిని ఎంపీ కేశినేని శివనాథ్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఫ్రెండ్షిప్ డే వేడుకల్లో పాల్గొన్న మాజి మంత్రి వెలంపల్లి




**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3 (మనం న్యూస్ ):** స్థానిక ఏలూరు రోడ్ లో గల లీల గ్రాండ్ ఫంక్షన్ హల్ నందు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఎస్. కే.పి.వి.వి హిందూ హై స్కూల్ 1985-86 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమావేశం స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో మాజి మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని తన చిన్ననాటి స్నేహితులతో కొద్దిసేపు ఆనందంగా గడిపారు అనంతరం కేక్ కట్ చేసారు అనంతరం తన స్నేహితులతో తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆహ్లాదంగా గడిపారు

# ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు



**విజయవాడ, ఆగస్టు 3(మనం న్యూస్):** విజయవాడ ఇంద్రకీలాద్రి పైన శ్రావణ మాసం ఆదివారం సందర్భంగా, కనకదుర్గమ్మ దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఈవో వి.కె. సీనానాయక్ స్వయంగా క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈవో వి.కె. శీనా నాయక్ , ఆలయ అధికారులు క్యూలైన్ల వద్ద భక్తులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని, రద్దీని సమర్థవంతంగా నియంత్రించారు. ప్రత్యేకంగా, అష్టకష్టాలు ఎదుర్కొంటున్న వృద్ధులు, వికలాంగులు, పిల్లలతో ఉన్న తల్లులకు సులభంగా దర్శనం చేసుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదనంగా, ఆలయ ప్రాంగణంలో, క్యూలైన్ల వద్ద తాగునీటి సౌకర్యాలు మెరుగుపరచబడ్డాయి. అన్నప్రసాదం పంపిణీని సకాలంలో జరిగేలా చూడాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఈఓ ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ఆలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండి, భక్తులకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు. శ్రావణ మాసం అంతా, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు కొనసాగుతాయి. కుంకుమార్చనలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గంట గంటకు జరుగుతాయి. ఈవో శీనా నాయక్ సూచనలు మేరకు ఆలయ అధికారులు చేపట్టిన ఈ సమర్థవంతమైన చర్యల వల్ల, శ్రావణ మాసం ఆదివారం నాడు భక్తులు ఎలాంటి అసౌకర్యం లేకుండా అమ్మవారి దర్శనం చేసుకున్నారు.



# మైలవరం ఎ.ఎమ్.సిలో కేక్ కట్ చేసిన ఎంపీ



**మైలవరం, ఆగస్టు 03 (మనం న్యూస్):** మైలవరం వ్యవసాయ కమిటీ యార్డ్ లో ఆదివారం ఎంపీ కేశినేని శివనాథ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు. అభిమానుల కోలాహలం నడుమ ఎంపీ కేశినేని శివనాథ్ భారీ కేక్ ను కట్ చేశారు. మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ఎంపీ కేశినేని శివనాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్యతో పాటు మైలవరం నియోజకవర్గ, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘ కార్యవర్గం కొనసాగింపుకు నిర్ణయం



**జగ్గయ్యపేట, ఆగస్టు 3 మనం న్యూస్ :** శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంఘ ప్రస్తుత కార్యవర్గాన్ని మరో ఏడాది పాటు కొనసాగిస్తూ సంఘ ఎలక్షన్ కమిటీ మరియు సంఘ సభ్యులు తీర్మానం చేశారు. గాయత్రి బ్రాహ్మణ సంఘ ప్రస్తుత అధ్యక్షులు కలవకొలను వీరాంజనేయ శర్మ అధ్యక్షతన జరిగిన సంఘ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గ ఎంపికపై సంఘ సభ్యులు చర్చించారు. సంఘ పెద్దలు ప్రముఖ న్యాయవాది ఈ వి జగన్నాధ రావు, పిల్లలమర్రి నాగ కృష్ణ శర్మ, బ్రహ్మశ్రీ చిట్టా లక్ష్మీనరసింహ శాస్త్రి, కీసర రాంబాబు, బాచినప్ప కోటేశ్వరరావు తదితర సంఘ పెద్దలు నూతన కమిటీ ఎంపికపై సభ్యులతో సమీక్ష నిర్వహించారు. గాయత్రీ కళ్యాణ మండప నిర్మాణ పనులు రానున్న దసరా ఉత్సవాలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకున్న ఎన్నికల కమిటీ మరియు సంఘ పెద్దలు సభ్యులు ప్రస్తుత కార్యవర్గాన్ని మరొక ఏడాది పాటు అడ్ హక్ కమిటీగా కొనసాగించాలని ఈలోపు కళ్యాణ మండప నిర్మాణ పనులను పూర్తి చేయటం తదితర అంశాలను అడ్హాక్ కమిటీ ముందు లక్ష్యాలుగా ఉంచారు. సంఘ సమావేశంలో సంఘ కార్యదర్శి మండపాటి కిషోర్ , కోశాధికారి మంగు చైతన్య , సంఘ సభ్యులు పరిటాల శ్రీనివాస్, వేదాంతం శ్రీధరాచార్యులు, జొన్న భ ట్ల కిషోర్,తూమాటి లక్ష్మీనరసింహాచార్యులు, జానకిరామ శర్మ , తదితర ప్రముఖులు బ్రాహ్మణ సంఘం నేతలు ప్రముఖుల ఎసభ్యులు మహిళా సంఘ సభ్యులు రాచూరి విజయలక్ష్మి, వి లావణ్య, కౌసల్య, ఏ పద్మావతి తదితర మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీ జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, ఆగస్టు 3(మనం న్యూస్):** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకల లో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ పాల్గొని ఎంపీ కేశి నేని శివనాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం విజయవాడలోజరిగిన ఎంపీ శివనాద్ జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే రాజగోపాల్ పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆయన సోదరులు శ్రీరాం సాయి ప్రసాద్ పాల్గొన్నారు .తెదేపా నాయకులు కొఠారి సత్యనారాయణ ప్రసాద్, తోట నాగమల్లేశ్వరరావు, పెనుగొండ రాజీవ్ తదితరులు పాల్గొని జన్మదిన ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు.

# విద్యుత్ బారాలపై ధర్నా నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి



**ఉయ్యూరు, ఆగస్టు 3 (మనం న్యూస్):** సర్దుబాటు విద్యుత్ చార్జీలు స్మార్ట్ మీటర్ల బిగింపు ట్రూ అఫ్ చార్జీల పేరుతో సామాన్యుడిపై పెను భారంగా మారిన అన్నింటిని రద్దు చేయాలని రాష్ట్ర కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం హరిబాబు అన్నారు. ఆదివారం ఉయ్యూరు పట్టణంలోని కాలవ గట్టుపై సుందరయ్య నగర్ లో విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 5న జరిగే ధర్నా కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కరపత్రాలు పంపిణీ చేశారు. బడా కార్పొరేట్ సంస్థలైన అదానీ అంబానీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులకు మడుగులు ఒత్తుతున్నాయని ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని ఆయన దుయ్యబట్టారు. విద్యుత్ ఛార్జీల పేరుతో స్మార్ట్ గా ప్రజలను దోచేస్తున్నారని సామాన్య మధ్యతరగతి ప్రజలు విద్యుత్ బిల్లులతో భారమైన జీవనాన్ని గడుపుతున్నారని వీటన్నిటికీ వ్యతిరేకంగా ప్రజలందరూ స్వచ్ఛందంగా ధర్నా నిరసన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బి రాజేష్ పట్టణ సభ్యులు లక్ష్మణరావు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం




**జగ్గయ్యపేట, ఆగస్టు 3 (మనం న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ జగ్గయ్యపేట నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం లయన్స్ కమ్యూనిటీ హాలులో అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా మరియు ఇన్స్టాలేషన్ అధికారిగా లయన్ మిరియాల వెంకటేశ్వరరావు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేపిస్తూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా 207 దేశాలలో సేవపరంగా విస్తరించి అభాగ్యులైన ఎంతోమంది పేదవారికి సహాయ సహకారాలు అందిస్తూ విశేష సేవలుతుందని తెలియజేశారు. మొదట ఉప గవర్నర్ లయన్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 2025- 26 లయన్స్ స్టిక్ సంవత్సరములో మహా అన్నదాన కార్యక్రమం 365 రోజులు కార్యక్రమం చేపట్టినట్టు మరియు ఉచిత కంటి పరీక్షలు, లక్ష మొక్కలు నాటే కార్యక్రమము చేపట్టినట్టు తెలియజేశారు. 2025-26 సంవత్సరము నూతనముగా అధ్యక్షులుగా లయన్ శ్రీరామ్ బదిరీ నారాయణ కార్యదర్శిగా లయన్ షేక్ ఖాసిం సైదా కోశాధికారిగా లయన్ బండారూ రవికుమార్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సంవత్సరం ఏడుగురు నూతన సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమంలో జి. యల్. టి కో చైర్మన్ లయన్ గాంధీ జీఎస్టి కోఆర్డినేటర్ లయన్ కె ముత్యా ప్రసాద్ అధ్యక్షులు లయన్ బదిరీ నారాయణ కార్యదర్శి లయన్ ఖాసిం సైదా కోశాధికారి లయన్ రవికుమార్, లయన్ కె కరుణాకర్ రావు, లయన్ కె అమర్నాథ్, లయన్ ఎస్ వి వి సత్యనారాయణ,లయన్ డాక్టర్ ఎస్ రాజ కేశవ ప్రసాద్, లయన్ వెంకటేశ్వరరావు,లయన్ జాన్ పాల్,లయన్ డాక్టర్ ప్రవీణ,లయన్ పట్టాభిరామయ్య, లయన్ వంశీకృష్ణ, లయన్ విజయభాస్కర్, లయన్ పసుపులేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నరు.

# పెన్ సేవాపురస్కారానికి వెంకటలక్ష్మి ఎంపిక



**మచిలీపట్నం, ఆగస్టు 3 ( మనం న్యూస్ ):** గ్రీన్ కో డైరెక్టర్, మాజీ మచిలీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ చలమలశెట్టి వెంకటలక్ష్మి ని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘ ఉపాధ్యక్షులు బడే ప్రభాకర్ ఆదివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా, 'పెన్' జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రత్యేక సమావేశాలకు ఆమెను అతిథిగా ఆహ్వానించారు. జర్నలిజం రంగంలో విశిష్ట సేవలందించిన సీనియర్ జర్నలిస్టులు మరియు సమాజ సేవకులను ఈ సమావేశంలో సత్కరించనున్నారు.సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనసులను గెలుచుకున్న చలమలశెట్టి వెంకటలక్ష్మి ని పెన్ సేవాపురస్కారంకు ఎంపిక చేసినట్లు బడే ప్రభాకర్ తెలిపారు. ఈ పురస్కారాన్ని ఆమె స్వీకరించాలని కోరారు.

# అంగరంగ వైభవంగా ఏ.ఎం.సి ప్రమాణస్వీకారం

- **బొర్రగూడెం నుంచి మైలవరం వరకు భారీ ర్యాలీ**
- **పాల్గొన్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**



**మైలవరం ఆగస్టు 03 మనం న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యాల మేరకు రైతులకు విశేష సేవలను అందించాలని స్థానిక వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీకి స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు సూచించారు. మైలవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతన ఏ.ఎం.సి పాలకవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఇక్కడి ఏ.ఎం.సి చైర్మన్ పదవి జనసేన పార్టీకి చెందిన పొనకళ్ల నవ్యశ్రీ కి కేటాయించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల కోలాహలం నడుమ కేకును కట్ చేశారు. ముందుగా మైలవరం మండలంలోని బొర్రగూడెంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో దేవత మూర్తులు ఉన్న దర్శించుకుని అక్కడి నుంచి భారీ ర్యాలీగా మైలవరంకు బయలుదేరారు. పట్టణంలో ప్రధాన సెంటరులో ఉన్న అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ పొత్తులో భాగంగా మైలవరం ఏ.ఎం.సి చైర్మన్ పదవిని జనసేన పార్టీకి కేటాయించినట్లు పేర్కొన్నారు. నేడు స్నేహితుల దినోత్సవం సందర్భంగా మన జనసేన మిత్రులతో కలసి ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద, ఏడాదికి రూ.20 వేల సాయం, 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్, 90 శాతం రాయితీతో పశువుల షెడ్ల నిర్మాణం, 50 శాతం రాయితీతో వ్యవసాయ యంత్రాలు పంపిణీ చేసున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్ళు చేసిన 24 గంటల్లోనే చెల్లింపులు, భూసార పరీక్షలు, సూక్ష్మ పోషకాలు అందచేత, రాయితీపై విత్తనాలు, ఎరువుల పంపిణీ, ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం, ధరల స్థిరీకరణ నిధి ద్వారా పంట కొనుగోళ్ళు ఇలా ఎన్నో కార్యక్రమాల్ని రైతుల కోసం అమలు చేసున్నట్లు వెల్లడించారు. నూతన వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ పాలకవర్గ సభ్యులు అందుబాటులో ఉండి రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు గాంధీ, బీజేపీ ఇన్చార్జి నూతులపాటి బాల కోటేశ్వరరావు బాల, ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



### మైలవరం ఏ.ఎం.సి పాలకవర్గం


వ్యవసాయ కమీటీ చైర్మన్ గా పొనకళ్ల నవ్యశ్రీ జనసేన, వైస్ చైర్మన్ గా చేబ్రోలు రాజు, పాలకవర్గ సభ్యులుగా బానోతు చిన్ని, మల్లాది పోతురాజు, పిన్నిబోయిన సుబ్బారావు, టి. ఉష, మరీదు పుష్పవతి, జవ్వాది నాగేశ్వరరావు, వేమిరెడ్డి పెద్ద సత్యనారాయణ రెడ్డి, జి.అనిత, షేక్ నసీమ, గరిమెళ్ళ పావని, పి.వెంకటేశ్వరరావు, ఏ.లక్ష్మీతులసి, కొండపల్లి మణికంఠలు ప్రమాణ స్వీకారం చేశారు.

# నెట్టెం రఘురామ్‌ను కలసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**జగ్గయ్యపేట, ఆగస్టు 3 మనం న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం ను సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా సిపిఐ మహాసభలకు జగ్గయ్యపేట విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఇటీవల కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురామ్ ని వారి స్వగృహంలో అభినందన పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంలో రామకృష్ణ కు నెట్టెం రఘురామ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనతో ఉన్న వ్యక్తిగత అనుబంధం మరియు ఇద్దరూ ఎమ్మెల్యేలుగా పని చేసిన కాలాన్ని గుర్తు చేసుకుని పలు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు. ఆయన వెంట సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీకోసం



- **ఇన్చార్జి జిల్లా కలెక్టర్**

**మచిలీపట్నం, ఆగస్టు 03(మనం న్యూస్):** కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ తెలిపారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు.అర్జీదారులు తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందించవచ్చని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక -మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చని ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ వివరించారు.

# ఘనంగా జరగనున్న సిద్ధార్థ మెడికల్ కాలేజీ హాస్పిటల్ లో స్వర్ణోత్సవ వేడుకలు




**మచిలీపట్నం, ఆగస్టు 03,(మనం న్యూస్).:** గన్నవరం మండలం చిన్న అవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ హాస్పిటల్ లో స్వర్ణోత్సవ వేడుకలు జరగనున్నాయి. సిద్ధార్థ అకాడమీ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈనెల 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు సిద్ధార్థ మెడికల్ అకాడమీ హాస్పటల్లో ఉన్న అన్ని వైద్య రంగాల విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులకు, ప్రజలకు, సమాజంలో ఆరోగ్యము ఎదుగుదల గురించి అవగాహన కల్పిస్తూ మెగా మెడికల్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు, న్చార్జి జిల్లా కలెక్టర్ గీతాంజలి శర్మ మెడికల్ అధికారులు హాజరుకానున్నారు. చైర్మన్ పిన్నమనేని సుధా నాగేశ్వరరావు మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ సమీపంలో సిద్ధార్థ అకాడమీ ఫౌండేషన్ ఏర్పాటు చేసి అనేక మెడికల్ కాలేజీలను నిర్మించాము.19 వైద్య కళాశాలలు 25 వేలమంది వైద్య విద్యార్థులు ఉన్నారు.50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మా 19 వైద్య కళాశాలలో సంవత్సరం అంతా ఎవేర్నెస్ ప్రోగ్రాలు నిర్వహించనునమని తెలిపారు.అకాడమీ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ మెడికల్ కాలేజీ లో ఆరోగ్య అవగాహన ప్రదర్శన అని ఒక మెడికల్ ఎగ్జిబిషన్ ఈనెల 4 నుండి 10వ తేదీ వరకు నిర్వహించనున్నాము. ఈ ఎగ్జిబిషన్కు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న సుమారు 200 స్కూళ్లకు ఇన్విటేషన్ పంపించామని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు మెలుకువలు, గురించి ప్రజలకు విద్యార్థులకు ఏదైనా ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదురైతే ఎలా నివారించుకోవాలి అని అవగాహన కల్పించడం జరుగుతుంది.అన్ని డిపార్ట్మెంట్స్ ప్రీ కెమికల్స్, పార కెమికల్స్ , సూపర్ స్పెషాలిటీస్ ,స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# అన్యాక్రాంతమై, అదృశ్యమైన సత్రాలు





**ఉయ్యూరు, ఆగస్టు 3 (మనం న్యూస్):** పూర్వం బాటసారిలకు ఆశ్రయించి అన్నం పెట్టి విశ్రాంతి నిలయాలుగా ఉన్న సత్రాలు, వాటి పోషణ కోసం కేటాయించిన ఎకరాల మాన్యంతో సహా అన్యాక్రాంతమైన వైనం ఇది. పంచ రాజుల గ్రామంగా బాసిల్లిన ఉయ్యూరులో పూర్వం ఆదిరాజు, వేగరాజు, సీతంరాజు, గోవిందరాజు, మంచిరాజు అను ఇంటి పేర్లు గల బ్రాహ్మణ కుటుంబం ఉయ్యూరు కోట చుట్టూత స్థిర నివాసాల ఏర్పరచుకొని జీవించేవారు. జమీందారు కింద తానేదారులుగా, కరణాలుగా వీరు జీవనం సాగించేవారు. దీనినే పాత ఉయ్యూరు అంటారు. ఆ సమయంలో వివిధ కార్యాల నిమిత్తం జమిందార్ని కలిసేందుకు వచ్చే బాటసారులకు, ప్రజలకు ఆశ్రయం కల్పించే ఉద్దేశంతో అప్పట్లో స్థానికంగా సుమారు 8 సత్రాలను నెలకొల్పారు. కాలక్రమమైన జమీందారీ, రాచరిక వ్యవస్థ దూరమవ్వటం ప్రజాస్వామ్యం రావడం, ఉమ్మడి కుటుంబాలు పోయి న్యూక్లియర్ కుటుంబాలు ఏర్పడటం దాతలు పట్టణ గ్రామం విడిచి పరాయి ప్రాంతాలకు వెళ్లడంతో వీటి ఆలనా పాలన చూసేవారు కరువయ్యారు. దాతలు గతించారు. ఆక్రమించటమే ధ్యేయంగా పెట్టుకున్న కొంతమంది ఈ సత్రాలను వాటికి చెందిన మాన్యాలను ఆక్రమించుకొని రెవెన్యూ రికార్డులు సృష్టించుకున్నారు. లింగరాజు సత్రం, సూరి విశ్వనాథ సత్రం, తిమ్మరాజు సత్రం, వడ్లమన్నాడి వారి సత్రం, జార్జి సత్రం వంటి సత్రాలు పూర్వం ఉయ్యూరులో ఉండేవని స్థానికులు చెప్తున్నారు అప్పట్లో ఉయ్యూరు సిబిఐ హాస్పిటల్ ప్రసూతి వైద్యానికి పేరు. జిల్లాలో ఖ్యాతి పొందటం అక్కడికి వచ్చే గర్భిణీ స్త్రీలకు, వారి కుటుంబ సభ్యులకు ఆశ్రయం ఇచ్చి చికిత్స చేయించుకునే అంతవరకు వారి ఆకలిని తీర్చి ఆసరాగా ఉండిన జార్జ్ సత్రం నేడు అన్యాక్రాంతం కాగా, తిమ్మరాజు సత్రం చేతులు మారి దుకాణ సముదాయంగా మారింది. ఆనాటి స్థానికుల పోరాట ఫలితంగా లింగరాజు సత్రం, సూరి విశ్వనాథ సత్రాలను వాటికి సంబంధించిన మాన్యాలను దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకుని వాటిపై వచ్చే ఆదాయాన్ని పొందే వీలు కల్పించుకున్నారు. ఏడాదికి ఈ రెండు సత్రాలు పైనే సుమారు 5 లక్షలకు పైగా ఆదాయాన్ని దేవాదాయ శాఖ పొందుతూ ఉండగా, ఆ సొమ్ము ఎవరి ఖాతాలోకి వెళుతోందనేది అనుమానాలు ఎక్కువ అవుతున్నాయి. కనీసం నిధులతో చలివేంద్రం కూడా నెలకొల్పని దేవాదాయ శాఖ విమర్శలను ఎదుర్కొంటుంది. స్థానికంగా పేరొందిన ఓ రాజకీయ నాయకుడు కూడా ఒక సత్రానికి చెందిన భూముల్లోనే భారీ బవంతులు నిర్మించుకుని రాజకీయంగా ఎదిగినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. నెలకు కోట్ల రూపాయలు అద్దులుగా చెల్లిస్తూ ప్రైవేటు భవనాల్లో కునారీలుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు ఈ భూములు తిరిగి స్వాధీనం చేసుకుని పట్టణ నడిబొడ్డులో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అంటున్నారు. పట్టణంలో యదేచ్ఛగా జరుగుతున్న ఆక్రమణల పర్వానికి అడ్డుకట్ట వేయాల్సిన రెవిన్యూ అధికారులు మిన్నకుండగా, స్థానికేతర్లు పాలకులుగా వచ్చి ఆక్రమణదారులకు అండదండలుగా ఉంటూ నిరాటంకంగా వారికి కావలసిన రికార్డులను సృష్టించగలుగుతున్నారు . ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి అన్యాక్రాంతమైన ఈ సత్రాలను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తే బాగుంటుందని స్థానికులు అంటున్నారు.

# వ్యాపారస్తులు రాష్ట్రం వదిలి వెళ్లిపోవాలనే ఆలోచన మార్చుకోవాలి

- **మాజీ మంత్రి వెలంపల్లి**

**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 03 (మనం న్యూస్):** స్థానిక 37వ డివిజన్, కోటం రాజు వారి వీధిలోని స్థానిక డివిజన్ కార్పొరేటర్ మండెపూడి ఛటర్జీ కార్యాలయంలో అదివారం నాడు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ 37వ డివిజన్ విస్తృత స్థాయి సమావేసం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ బోండా నిరీష్, పలు వ్యాపారస్తులు, ఆయా డివిజన్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. బాబు మోసాలను, ప్రజలకు ఇచ్చిన బాండ్లు, వైయస్ జగన్ ప్రెస్ మీట్ ని టివిలో చూపించారు. ఇంటింటికి క్యూ ఆర్ కోడ్ తో వెళ్లి ప్రజలతో ఆ క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేపించి కూటమి మోసాలను వివరించాలని కోరుతూ క్యూ ఆర్ కోడ్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లిని వ్యాపారస్తులు కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారుల వల్ల తాము అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నామని, తాము ఇక్కడ వ్యాపారం చేయడం సాధ్యం కావడం లేదని విజయవాడ ను వదిలి తిరిగి గుజరాత్ మరియు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నామని తమ గోడును వ్యక్తం చేసారు మాజి మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ వ్యాపారస్తులు రాష్ట్రం వదిలి వెళ్లిపోవాలనే ఆలోచన మార్చుకోవాలని, వ్యాపారస్తులకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని వారి సమస్యల పై పోరాడతామని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే వ్యాపారస్తులను అధికారులతో కక్షపూరితంగా దాడులు చేయించి ఎన్నడలేని విధంగా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారనన్నారు. పన్నులు కూడా అత్యధికంగా పెంచేసారన్నారు. వ్యాపారాస్తుల పై కూటమి దారుణంగా వ్యవహారిస్తుందని, వ్యాపారస్తుల పై కూటమి ప్రభుత్వం తమ ధోరణి మార్చుకోవాలన్నారు. వ్యాపారస్తులు రాష్ట్రం వదిలి వెళ్ళిపోతే రాష్ట్రం ఎలా అభివృద్ధి జరిగిద్దని కూటమి ప్రభుత్వాని ప్రశ్నించారు. అమరావతి పేరుతొ కూటమి కాలయాపన చేస్తుందన్నారు. చంద్రబాబు ఎన్నికల అనువు కానీ హామీలు ఇచ్చారని, ఎన్నికలయిన తరువాత అమలు చేయడం సాధ్యం కాదని అన్నడం సిగ్గు చేటు అన్నారు. చంద్రబాబు మాటలు ప్రజలెవ్వరూ నమ్మరని తెలిసి పవన్ కళ్యాణ్ చంద్రబాబు తమ ప్రతినిధులను ఇంటింటికి పంపించి జగన్ మోహన్ రెడ్డి ద్వారా ప్రతి ఇంటికి సంవత్సరానికి 1 లక్ష రూపాయలు వస్తే చంద్రబాబు అధికారంలోకి వస్తే 2 లక్షల రూపాయలు లబ్ది ప్రతి సంవత్సరం ఇస్తామని ప్రజలను మోసం చేసారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ త్రికరణ సుద్దితో జూన్ 24 నుంచి అమలు చేస్తామని సంవత్సరానికి 2 లక్షల రూపాయల లబ్ది చేకూరుతుందని 5 సంవత్సరాలకి కలిపి 10 లక్షలు లబ్ది చేకూరుతుందని పత్రాలను, బాండ్లను పంచి ప్రజలను మోసం చేశారన్నారు. ఆ పత్రాలను చూసి చంద్రబాబు మారడేమో అని ప్రజలు నమ్మి ఓట్లేశారని అన్నారు. చంద్రబాబు నైజం మాట తప్పడమని ఆ నైజం మల్లి ప్రజలకు చూపించారని, పత్రం ఇచ్చిన నా మాట నాదే నా బాట నాదే అని 2024 సంవత్సరం అంత అమ్మఒడి ఇవ్వలేదని, రైతు భరోసా ఇవ్వలేదని, చేయూత ఇవ్వలేదని ఎ పథకం అమలు చేయలేదన్నారు. జులై 2025 లో ఉన్నామని జగన్ మోహన్ రెడ్డి ఒత్తిడి మేరకు తల్లికి వందనం పథకం అరకొరగా అమలు చేశారని, దాదాపు 30 లక్షల మందికి ఎగొట్టారని అన్నారు. పెన్షన్ 50 ఏళ్లు దాటినా వారికీ ఇస్తానని ఇప్పుడు దాదాపు 5 లక్షల మందిని తొలగించారన్నారు.



# వినాయకచవితి భూమి పూజలో చక్రవర్తి



**పెనమలూరు, ఆగస్టు 3 (మనం న్యూస్):** కానూరు - సిరి నగర్ నందు మన తాడిగడప మున్సిపాలిటీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్ర వేమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే వినాయకచవితి వేడుకలకు భూమి పూజా కార్యక్రమం లో పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి శఅన్నే వేణు గోపాలకృష్ణ మూర్తి పాల్గొన్నారు.

# ముత్యాలమ్మకు బోనం సమర్పించిన సామినేని ఉదయభాను దంపతులు



**జగ్గయ్యపేట ఆగస్టు 3 మనం న్యూస్:** శ్రావణమాసం సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని మార్కండేయ బజార్ నందు వేంచేసియున్న శ్రీ ముత్యాలమ్మ వారి దేవస్థానం నందు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను వారి సతీమణి సామినేని విమలాభాను లు అమ్మవారికి సంప్రదాయ బద్ధంగా బోనం సమర్పించారు. ఆదివారం అమ్మవారికి సమర్పించే బోనాలను శిరస్సుపై ధరించి సాంప్రదాయబద్ధంగా ఆలయ ప్రదక్షణ చేసి అమ్మవారిని దర్శించుకుని బోనాలను ఈ సందర్భంగాఅర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఉదయభాను దంపతులను ఘనంగా సత్కరించారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**జగ్గయ్యపేట ఆగస్టు 3 మనం న్యూస్:** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ లబ్ధిదారులకు అందించారు. ఆదివారం తన నివాసంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మొత్తం ₹2,24,316 విలువైన చెక్కులు ఏడుగురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వైద్యం కోసం సహాయం పొందిన లబ్ధిదారులు:ఎస్.కె. రహిమతున్ - ₹11,000 (షేర్ మహమ్మద్ పేట) కట్ట తులసమ్మ - ₹48,405 (షేర్ మహమ్మద్ పేట)బాణాల తిరుపతమ్మ - ₹48,660 (తొర్రగుంటపాలెం) ఎస్.కె. భార్యా హుస్సేన్ - ₹23,161 (తిరుమలగిరి) రావూరి లలిత - ₹23,400 (గండ్రాయి) కుంభం దయాకర్ రావు - ₹20,524 (జగ్గయ్యపేట టౌన్)కన్నె కంటి సాయినాథ్ - ₹24,000 (జగ్గయ్యపేట టౌన్) లకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే రాజగోపాల్ లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు, కట్టా వెంకట నరసింహారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిమైనేని రాధాకృష్ణ, షేక్ సుభాని, ముత్తినేని అశోక్, సయ్యద్ అస్లాం, సోమ్లా నాయక్, పల్లెబోయిన నాగరాజు, జ్వాల నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శాకంబరీగా దర్శనమిచ్చిన ముత్యాలమ్మ



**జగ్గయ్యపేట ఆగస్టు 3 మనం న్యూస్ :** శ్రావణమాస ఉత్సవాలలో భాగంగా ఆదివారం ముత్యాలమ్మ అమ్మవారు శాకంబరిగా దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలు పండ్లు తో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ ప్రెసిడెంట్ అప్పన మణికుమార్ వైస్ ప్రెసిడెంట్ నోముల శివకుమార్ సెక్రటరీ కొత్తా రమేష్ కుమార్ జాయింట్ సెక్రెటరీ కొంకిమళ్ల సురేష్ కోశాధికారి అప్పన వెంకట పిచ్చయ్య మరియు కమిటీ సభ్యులు చేడే వెంకట శ్రీరంగం, దేవరశెట్టి నాగ ప్రసాద్, తునికి పాటి నాగ మల్లేశ్వరా చారి ఆరేపల్లి వెంకటేశ్వర్లు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.